**సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డామేజ్ యాక్ట్ 2010 మరియు దానికి సంబంధించిన అంశాలపై తరచుగా అడిగే ప్రశ్నలు మరియు వాటికి సమాధానములు**

ఫిబ్రవరి 8, 2015

**ప్రశ్న 1 : రాష్ట్రపతి ఒబామా భారత్ పర్యటనలో జనవరి 25, 2015 న యునైటెడ్ స్టేట్స్ తో కలిసి చేరుకున్న అవగాహన ఏమిటి?**

సమాధానము : భారత్ మరియు యునైటెడ్ స్టేట్స్ పౌర అణుశక్తి బాధ్యత గురించిన అనేక విషయాలపై అవగాహనకు వచ్చారు మరియు సెప్టెంబర్ 2008 నాటి ద్వైపాక్షిక 123 అంగీకారమును అమలు చేయటానికి సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ అరేంజ్మెంట్ యొక్క పదజాలాన్ని ఖరారు చేశారు. అంతర్జాతీయ సహకారముతో భారత్ లో రియాక్టర్ల ఏర్పాటు కై వ్యాపార చర్చలు చేయటానికి మరియు 2005-08 పౌర అణుశక్తి ఒప్పందం ప్రకారం పొందగలిగిన విశేషమైన చౌక మరియు శుభ్రమైన శక్తి ని పొందటానికి ఈ అవగాహన అవకాశం ఇస్తుంది.

**ప్రశ్న 2 ఈ అవగాహనకు ఎలా వచ్చారు?**

సమాధానము : సెప్టెంబర్ 2014 లో ప్రధాన మంత్రి US పర్యటించినప్పుడు ఇద్దరు నేతలు భారత్-US పౌర అణుశక్తి సహకార అంగీకారాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలన్న తమ లక్ష్యాన్ని పునరుద్ఘాటించటం , మరియు ఈ సందర్భంగా పౌర అణుశక్తి సహకారములో పురోగతి సాధించటానికి ఓ కాంటాక్ట్ గ్రూప్ ఏర్పాటు చేయటం గుర్తుండే వుంటుంది. ఈ గ్రూప్ లో విదేశాంగ శాఖ , డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జి , న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (NPCIL), ఆర్థిక శాఖ, మినిస్ట్రీ ఆఫ్ లా & జస్టిస్ ల ప్రతినిధులతో పాటు US ప్రభుత్వ ప్రతినిధులు ఉండగా , అదనముగా ఈ గ్రూప్ లో భారత్ నుండి NPCIL మరియు US పక్షం నుండి వెస్టింగ్ హౌస్ మరియు జనరల్ ఎలక్ట్రిక్ ప్రతినిధులతో కూడిన మరొక అంగం ఉన్నది. న్యూ ఢిల్లీ లో (16-17 డిసెంబర్ 2014), వియెన్నా లో (6-7 జనవరి 2015) మరియు లండన్ లో (21-22 జనవరి 2015) జరిగిన సమావేశములతో కలిపి మొత్తం ఈ గ్రూప్ మూడు సార్లు సమావేశమైనది. ఈ చర్చల ఆధారముగా, జనవరి 25 , 2015 న రెండు దేశాల నేతలు కన్ఫర్మ్ చేసినట్లే , పౌర అణుశక్తి సహకారములో రెండు ముఖ్యమైన అంశాలపై US తో ఒప్పందానికి వచ్చారు.

**ప్రశ్న 3: సివిల్ లియబిలిటీ ఫర్ న్యూక్లియర్ డామేజ్ యాక్ట్ 2010 ( CLND Act 2010) ను మరియు CLND నిభందనలు 2011 సవరించటానికి భారత్ ఒప్పుకున్నదా ? ఇప్పుడు కాకపోతే , వాటిని భవిష్యత్తులో సవరిస్తారా?**

సమాధానము: ఈ చట్టాన్ని కానీ నిభంధనలను కానీ సవరించాలన్న యోచన ఏది లేదు.

**ప్రశ్న 4: CLND Act పై US యొక్క ఆందోళనలను మరి ఎలా తీర్చారు?**

సమాధానము: కాంటాక్ట్ గ్రూప్ లో చర్చలు కొనసాగుతున్నప్పుడు , సంబంధిత చట్టాన్ని మరియు శాసన నిర్మాణ చరిత్రను వాడుతూ , సివిల్ లియబిలిటీ ఫర్ న్యూక్లియర్ డామేజ్ ( CLND) యాక్ట్ మరియు కన్వెంషన్ ఆన్ సప్లిమెంటరీ కాంపెన్సేషన్ ఫర్ న్యూక్లియర్ డామేజ్ ( CSC) ల మధ్య పొసుగుదల పై భారత పక్షం తమ అభిమతం వినిపించారు. హాని నిర్వహణ బాధ్యతను గూర్చిన మొత్తం కార్యక్రమము లో ఒక భాగముగా అనుకున్న ఇండియా న్యూక్లియర్ ఇన్సూరెన్స్ పూల్ గురించి కూడా US పక్షానికి వివరించటం జరిగింది. భారతీయ పక్షం వివరించిన విషయాలు మరియు ఆ తరువాత జరిగిన చర్చల ఆధారముగా , భారత్ సంతకం చేసి మరియు ఆమోదించటానికి తలంచుతున్న CSC కు మరియు భారత్ యొక్క CLND చట్టానికి పొసుగుదల వుందన్న విషయముపై ఒక సాధారణ అవగాహన వచ్చింది.

**ప్రశ్న 5 : CSC అంటే ఏమిటి?**

సమాధానము: 1997 లో ఏర్పడిన కన్వెంషన్ ఆన్ సప్లిమెంటరీ కాంపెన్సేషన్ ఫర్ న్యూక్లియర్ డామేజ్ (CSC) యొక్క లక్ష్యం ప్రపంచ వ్యాప్తముగా బాధ్యత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయటం మరియు న్యూక్లియర్ ప్రమాద బాధితులకు నష్టపరిహార మొత్తాన్ని పెంచేలా చూడటం. 1963 లో ఏర్పడిన వియెన్నా కన్వెంషన్ కు కానీ లేక 1960 లో ఏర్పడిన ప్యారిస్ కన్వెంషన్ కు కానీ సభ్య రాజ్యమైన ఏ దేశమైనా CSC కు సభ్య రాజ్యమవచ్చు. ఈ రెండు కన్వేషన్లకు సభ్య రాజ్యం కానీ దేశము, ఒకవేళ ఆ దేశము లోని అణుశక్తి బాధ్యత పై వున్న జాతీయ చట్టము CSC నిబంధనలు మరియు దానికి అభిన్నమైన అనుబంధమునకు పొసగి వుంటే , CSC కు సభ్య రాజ్యమవచ్చు. భారత్ వియెన్నా కన్వెంషన్ కు కానీ మరియు ప్యారిస్ కన్వెంషన్ కు కానీ సభ్య రాజ్యం కాదు , అందువల్ల తన జాతీయ చట్టం CLND చట్టం ఆధారంగా CSC కన్వెంషన్ పై 29 అక్టోబర్ 2010 న సంతకము చేసింది.

**ప్రశ్న 6: భారతీయ CLND చట్టం CSC తో పొసగి వుందా?**

సమాధానము: చట్టపరమైన బాధ్యత ఆపరేటర్ పై నిర్ధిష్టము గా వుంచటము , సొమ్ము మరియు అది చెల్లించాల్సిన సమయము వంటి విషయాలలో బాధ్యత పరిమితులు , ఇన్సూరెన్స్ ద్వారా బాధ్యత ను నిర్వర్తించటం లేక ఆర్ధిక భద్రత, అణుశక్తి కేంద్రాలు, నష్టాలు వంటి విషయాలపై నిర్వచనాలు - ఈ అంశాలలో CLND చట్టం యొక్క నిబంధనలు CSC మరియు దాని అనుబంధము తో ఏకీభవిస్తూ వున్నాయి. నిజానికి, CSC వంటి సరైన అంతర్జాతీయ బాధ్యత యంత్రాంగము లో భారత్ చేరటానికి ఈ CLND చట్టం అవసరమైన ఆధారాన్ని ఇస్తుంది. CSC ఆర్టికల్ XVIII ప్రకారం వియెన్నా కన్వెంషన్ కు లేక ప్యారిస్ కన్వెంషన్ కు సభ్య దేశం కానీ దేశం యొక్క జాతీయ చట్టం యొక్క నిబంధనలకు CSC అనుబంధ పత్రం లోని నిబంధనలకు పొంతన వుండాలి. CSC అనుబంధ పత్రానికి ఈ CLND చట్టం పొంతన కలిగి వుంది.

**ప్రశ్న 7 : CSC లో చెప్పబడిన విధముగా న్యూక్లియర్ ప్లాంట్ ఆపరేటర్ పై బాధ్యతను ఈ చట్టం వుంచుతుందా?**

సమాధానము: సెక్షన్ 4(1) ప్రకారము న్యూక్లియర్ ప్రమాదం వలన కలిగిన న్యూక్లియర్ నష్టానికి న్యూక్లియర్ కేంద్రం నడిపే ఆపరేటర్ బాధ్యుడు. ఇంకా, సెక్షన్ 4(4) ప్రకారం న్యూక్లియర్ కేంద్రం నడిపే ఆపరేటర్ యొక్క బాధ్యత స్పష్టమైనది మరియు తప్పుకోలేని బాధ్యత అనే సూత్రం పై ఆధారపడింది. సెక్షన్ 8 (1) ప్రకారం తన న్యూక్లియర్ కేంద్రం లో పనులు మొదలుపెట్టే ముందే , ఆపరేటర్ తన బాధ్యతను నిర్వహించేందుకు కావలసిన ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలి లేదా సరిపడా ఆర్ధిక భద్రత వుంచుకోవాలి. ఇవి మరియు చట్టం యొక్క పొడుగు పేరు అన్నీ కూడా పై బాధ్యత ను ఖచ్చితముగా మరియు నిర్ధిష్టముగా , బాధ్యతను తప్పుకోలేని యంత్రాంగము తో, ఆపరేటర్ మీద వుంచినాయి.

**ప్రశ్న 8: సెక్షన్ 17 మరియు సెక్షన్ 17 (బి) లో వున్న సరఫరాదారు కు వ్యతిరేకముగా సహాయం కోరే హక్కు ఏమిటి? అవి కన్వెన్షన్ అనుబంధ పత్రాన్ని దాటి వెళ్ళటలేదా?**

సమాధానము: చట్టం యొక్క సెక్షన్ 17 ప్రకారం , సెక్షన్ 6 కు అనుగుణముగా న్యూక్లియర్ నష్టానికి పరిహారం చెల్లించిన తరువాత , న్యూక్లియర్ కేంద్రం ఆపరేటర్ కు సహాయం కోరే హక్కు ఈ క్రింద ఇచ్చిన సందర్భాలలో వుంటుంది:

(క) అటువంటి అధికారం కాంట్రాక్ట్ లో వివరముగా వ్రాతపూర్వకముగా పొందుపరచివున్నప్పుడు
(ఖ) సరఫరాదారు కానీ వారి ఉద్యోగి చర్యల లేక వారు సరఫరా చేసిన యంత్రాలు కానీ సామగ్రి లో వున్న పేటెంట్ లేక లేటెంట్ లోపములు లేక లోపభూయిష్టమైన సేవల ఫలితముగా ఆ న్యూక్లియర్ సంఘటన జరిగివుంటే;
(గ) న్యూక్లియర్ నష్టం చేయాలన్న ఉద్దేశ్యముతో ఏ వ్యక్తి అయినా ఓ చర్య చేయటం వలన లేక చేయక పోవటం ఫలితముగా ఆ న్యూక్లియర్ సంఘటన జరిగితే.

సెక్షన్ 17 (a) మరియు 17(c) లో పరిగణనలోకి తీసుకున్న పరిస్థితులను CSC అనుబంధ పత్రం లోని ఆర్టికల్ 10 పొందుపరచింది. CSC అనుబంధ పత్రం లోని ఆర్టికల్ 10 పరిగణనలోకి తీసుకున్న సహాయం కోరే హక్కు వున్న పరిస్థితులకన్నా సెక్షన్ 17 ( b) లో వున్నవి ఖచ్చితముగా అదనపు పరిస్థితులే. అయితే, సెక్షన్ 17 ( b) లో గుర్తించబడ్డ పరిస్థితులు సర్వీస్ కాంట్రాక్ట్లు లేక ఉత్పాదన మీద బాధ్యత నియమాలు/షరతులకు సంబంధించినవి. ఇవి సాధారణముగా ఆపరేటర్ మరియు సరఫరాదారు ల మధ్య వుండే కాంట్రాక్ట్ లో ఓ భాగం. ఈ పరిస్థితి కొత్తదేమి కాదు, కాంట్రాక్ట్ లలో ఉండే ఓ సాధారణ అంశం. కాబట్టి ఈ నిబంధన ను ఉత్పాదన మీద బాధ్యత అంశము పై ఆపరేటర్ మరియు సరఫరాదారు ల మధ్య వుండే కాంట్రాక్ట్ లో పొందుపరచే సంబంధిత క్లాజ్ దృష్టి లో చూడాలి మరియు చదవాలి. తమకు వర్తించే చట్టం పై ఆధారముగా కాంట్రాక్ట్ లో నిబంధనలకు అంగీకరించటానికి ఆపరేటర్ కు మరియు సరఫరాదారుకు పూర్తి అవకాశముంది. ఈ విధమైన కాంట్రాక్ట్ లలో సాధారణ భాగమైన వారంటీ మరియు ఇండెమ్నిటి క్లాజ్ లతో వచ్చే తమ బాధ్యతల హద్దుల పై విస్తారముగా వివరించటమనేది కాంట్రాక్ట్ కు ఇరు పక్షాల వారు సాధారణముగా చేస్తారు.

CSC అనుబంధ పత్రము లోని ఆర్టికల్ 10 ( a) ఆపరేటర్ మరియు సరఫరాదారుల వుండే కాంట్రాక్ట్ లోని ఏ అంశాన్ని, సహాయం కోరే విషయములో ఆపరేటర్ మరియు సరఫరాదారు అంగీకరించిన పునాది తో సహా , ఏ విధముగా పరిమితి చేయదు. కాబట్టి పైన చెప్పిన దాన్ని బట్టి చూస్తే , సెక్షన్ 17 ( b) లో సరఫరాదారు గురించి ఉదహరించిన అంశమునకు సంబంధించినంతవరకు, అది CSC అనుబంధ పత్రం లోని ఆర్టికల్ 10 (a) కు అనుగుణం గానే వుంది కానీ వ్యతిరేకంగా లేదు. దానిని పని లోకి తేవటం ఆపరేటర్ మరియు సరఫరాదారు అంగీకరించిన కాంట్రాక్ట్ నియమాల ద్వారా వుంటుంది.

**ప్రశ్న 9: సెక్షన్ 17 ఓ ఆదేశికమైన చట్టబద్ధమైన సహాయం కోరే హక్కు ను ఏర్పాటు చేస్తుందా?**

సమాధానము: సెక్షన్ 17 ఆపరేటర్ కు సహాయం కోరే హక్కుందని చెప్తున్నది. ఆపరేటర్ కు ఇది ఒక ప్రముఖమైన హక్కు ఇస్తున్నా , అది ఆదేశికమైన నిబంధన కాదు , ఒక అవకాశమిచ్చే నిబంధన మాత్రమే. వేరే మాటల్లో చెప్పాలంటే, ఈ నిబంధన చేర్చటానికి ఆపరేటర్ కు అనుమతినిస్తున్నది అంతేకాని కాంట్రాక్ట్ లో ఈ అంశము చేర్చాలని లేక ఆ సహాయం కోరే హక్కుని వాడమని ఆపరేటర్ ను అది కోరటం లేదు. అయితే, CLND చట్టములో సహాయం కోరే హక్కు ని కాంట్రాక్ట్ లో పొందుపరచాలన్న ఆదేశిక చట్టపరమైన షరతు లేనప్పటికిన్నీ, సహాయం కోరే హక్కు తో సహ హాని ని పంచుకొనే పద్ధతి ఒకటి కావాలని కోరుకునే విధాన కారణాలు వుండవచ్చు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన NPCIL, తమ పాటించే విధానమునకు అనుగుణముగా, అన్నీ న్యూక్లియర్ సరఫరా కాంట్రాక్టు , CLND నియమాలు 2011 రూల్ 24 ప్రకారం , సహాయం కోరే హక్కు నిబంధనలు కలిగి వుండాలని కోరుతుంది. కాంట్రాక్ట్ చర్చల్లో ఆపరేటర్ కాని లేక సరఫరాదారు కానీ ఏ ధోరణి అవలంబించాలో CSC అనుబంధ పత్రం యొక్క ఆర్టికల్ 10 సూచించదు. ఈ సందర్భముగా, న్యూక్లియర్ నష్టాల్లో మూడవ పక్షానికి పరిహారం చెల్లించటానికి మార్కెట్ ఆధారిత పద్ధతిలో నిధులు సమీకరించగలిగే ఒక సహాయ హక్కు ని కల్పించి ఆపరేటర్ మరియు సరఫరాదారుల మధ్య చర్చలకు అవకాశమిచ్చే ఇండియా న్యూక్లియర్ ఇన్సూరెన్స్ పూల్ ను ఏర్పాటు చేయటం జరిగింది. దీని ద్వారా, సరఫరాదారు తనకు వ్యతిరేకముగా వాడే సహాయ హక్కునుండి కాపాడుకొనేందుకు ఇన్సూరెన్స్ తీసుకోవచ్చు.

**ప్రశ్న 10 : 'సరఫరాదారు' ఎవరు? సరఫరాదారు ఎప్పుడు ఒక విదేశీ కంపెనీనేనా?**

సమాధానము: CLND నియమావళి లోని రూల్ 24 ప్రకారం 'సరఫరాదారు' ఎవరంటే:

(అ) ఒక సిస్టమ్ , ఎక్విప్మెంట్ లేక పరికరాన్ని , స్వయముగా లేక ఏజెంట్ ద్వారా , తయారు చేసిన వాడు లేక సరఫరా చేసిన వాడు లేక పని కోసం సూచించిన విధముగా నిర్మాణం చేసిన వాడు

(ఆ) ఒక సిస్టమ్ , ఎక్విప్మెంట్ లేక పరికరాన్ని ను తయారు చేయటానికి లేక ఒక నిర్మాణము చేయటానికి వెండర్ కు బిల్డ్ టు ప్రింట్ లేక వివరణతో కూడిన డిజైన్ స్పెసిఫికేషన్స్ ఇచ్చేవాడు మరియు డిజైన్ మరియు క్వాలిటి అష్యూరెన్స్ కై ఆపరేటర్ కు జవాబుదారీ అయినవాడు లేక

(ఇ) క్వాలిటి అష్యూరెన్స్ లేక డిజైన్ సేవలు అందించే వాడు.

సరఫరాదారు ఎప్పుడు విదేశీ కంపెనీ అయివుండకపోవచ్చును, పైన చెప్పిన ప్రమాణాలు కలిగివున్న దేశీయ సరఫర దారులు కూడా వుండవచ్చు మరియు కొన్ని సందర్భాలలో ఆపరేటర్ NPCIL తానే సరఫరాదారు

కూడా అవచ్చు ఎందుకంటే అది వెండర్ కు బిల్డ్ టు ప్రింట్ లేక వివరణతో కూడిన డిజైన్ స్పెసిఫికేషన్స్ అందిస్తుంది కాబట్టి.

**ప్రశ్న 11 : సెక్షన్ 46 న్యూక్లియర్ నష్టం కై పరిహార విజ్ఞప్తులను CLND చట్టం క్రింద కాకుండా వేరే చట్టాల క్రిందకు తెస్తుందా?**

సమాధానము: సెక్షన్ 46 యొక్క విశాల స్వరూపముపై దేశీయ మరియు విదేశీ సరఫరాదారులు తమ ఆందోళనలు వెలిబుచ్చారు. CLND చట్టం సెక్షన్ 46 ఈ క్రింది విధముగా చెప్తున్నది "ఈ చట్టం లోని నిబంధనలు ప్రస్తుతం అమలు లో వున్న ఏ చట్టాన్ని తక్కువ చేయదు, వాటికి అదనముగా ఇవి ఏర్పడ్డాయి మరియు ఇందులో వున్నవి ఏమి కూడా, ఆపరేటర్ పై, ఈ చట్టం నుండి కాకుండా, వచ్చిన వ్యాజ్యాల నుండి అతనిని తప్పింపలేవు". CLND చట్టం 2010 సెక్షన్ 46 లో వున్న ఈ పదజాలము టెలికాం రెగ్యులేటరి అథారిటి యాక్ట్ , ఎలెక్ట్రిసిటీ యాక్ట్ , సెక్యూరిటీస్ ఎండ్ ఎక్స్చేంజి బోర్డు ఆఫ్ ఇండియా ( SEBI) యాక్ట్ , ఇన్సూరెన్స్ కమిషన్ యాక్ట్ వంటి చట్టలలో కూడా వాడబడింది. మిగతా సంబంధిత చట్టాలు కూడా వాటి వాటి పరిధిలో ఆపాదింపబడుతు వుంటాయని నొక్కి చెప్పటానికి ఈ పదజాలము వాడుక గా వాడబడుతుంది.

**ప్రశ్న 12: CSC ను అతిక్రమించిన సరఫరాదారులకు పైన కూడా సెక్షన్ 46 వర్తిస్తుందా?**

సమాధానము: లేదు, CLND చట్టం న్యూక్లియర్ నష్టానికి సంబంధించిన మొత్తం చట్టపరమైన బాధ్యతను ఆపరేటర్ పై మాత్రమే వుంచుతుంది మరియు న్యూక్లియర్ నష్టానికి సంబంధించిన పరిహారాన్ని ఇతర చట్టాల ద్వారా కోరుతున్న విజ్ఞప్తులకు సెక్షన్ 46 ఏ విధమైన ఆధారాన్ని ఇవ్వడు. ఈ సెక్షన్ కేవలం ఆపరేటర్లకు మాత్రమే వర్తిస్తుందని , సరఫరాదారులకు వర్తించదని ఈ చట్టాన్ని ఆమోదించే సమయములో జరిగిన పార్లమెంటరీ చర్చలలో ధ్రువపరచడమైనది. CLND బిల్ వోట్ ద్వారా ఆమోదించబడిందని గమనించవచ్చు. ఈ బిల్లు లోని అనేక క్లాజులపై వోట్ జరుగుతున్నప్పుడు , రాజ్య సభ లో ఇప్పుడు సెక్షన్ 46 గా మారిన క్లాజు 46 లో సరఫరాదారు ను చేర్చాలని రెండు సవరణలు సమర్పించారు. ఈ రెండు సవరణలు కూడా త్రోసిపుచ్చడం జరిగింది. ఓ చట్టం నుండి ఖచ్చితంగా వెలివేయబడ్డ నిబంధనను వేరు వేరు అర్థాలతో మళ్ళీ ఆ చట్టం లోకి తేకూడదు. ప్రతి చట్టాన్ని కూడా ఆ చట్టాన్ని తయారు చేసినవారి లేక శాసనసభ యొక్క ఉద్దేశ్యము ద్వారా అర్థం చేసుకోవాలన్నది న్యాయ శాస్త్రములో అందరూ ఒప్పుకున్న సూత్రం (M/s. తుర్తుఫ్

సేఫ్టీ గ్లాస్ ఇండస్ట్రీస్ V కమిషనర్ ఆఫ్ సేల్స్ టాక్స్ UP 2007 (9) SCALE 610 మరియు స్టేట్ ఆఫ్ కేరళ & Anr వి పి వి నీలకందన్ & ఇతరులు 2005 (5) SCALE 424)

**ప్రశ్న 13: బాధితులు ఆపరేటర్ కు గాని లేక సరఫరాదారుకు గాని వ్యతిరేకముగా విదేశీ కోర్టులను ఆశ్రయించటాన్ని సెక్షన్ 46 అనుమతిస్తుందా ?**

సమాధానము: ఆపరేటర్ కు వ్యతిరేకముగా ఏమేమి ఉపాయాలు కలవో వాటిని గురించి మాత్రమే సెక్షన్ 46 మాట్లాడుతుంది. అది ఆపరేటర్ పై , ఈ చట్టం నుండి కాకుండా , మొదలు పెట్టబడిన ఏ వ్యాజ్యం నుండి అతనిని తప్పించదు లేదా భారత్ లో వున్న ఏ ఇతర చట్టాన్ని తక్కువ చేయదు. "అదనముగా మరియు తక్కువ గా చేయకుండా" అన్న నిబంధనకు సాధారణమైన సూటి అర్థాన్ని ఇవ్వాలి. సెక్షన్ 46 ఇతర చట్టాల అధికారాలను ప్రభావితం చేయదు. కాబట్టి , న్యూక్లియర్ నష్టాల పై సివిల్ లియబిలిటీ విషయాలు కాకుండా మిగతా ఏ ఇతర విషయాలపై వున్న ఇతర చట్టాల పరిధి నుండి ఆపరేటర్ ను అది తప్పింపదు. అదే సమయములో అది బాధితులు విదేశీ కోర్టులను ఆశ్రయించడానికి దారి కల్పించదు. నిజానికి న్యూక్లియర్ నష్టాల బాధితులకు దేశములోనే చట్ట పరంగా అవకాశము కల్పించాలన్న ఆ చట్టము యొక్క ఉద్దేశ్యానికి ఇది వ్యతిరేకం. CLND బిల్లు ఆమోదింపబడుతున్నప్పుడు విదేశీ కోర్టుల పరిధిని తీసుకురావాలన్న విశేష సవరణను త్రోసిపుచ్చడము ఈ ఉద్దేశ్యాన్ని సమర్థిస్తుంది.

**ప్రశ్న 14: ఆపరేటర్లకు మరియు సరఫరాదారులకు ఈ యోచింపబడుతున్న ఇన్సూరెన్స్ పూల్ ఎలా పనిచేస్తుంది?**

సమాధానము: GIC Re మరియు 4 ఇతర PSUs కలిసి ఏర్పరిచిన ఈ ఇండియా న్యూక్లియర్ ఇన్సూరెన్స్ పూల్ హాని బదిలీ చేసే ఒక యంత్రాంగము మరియు మొత్తం సొమ్ము రూ. 1500 కోట్లలో పై కంపెనీలు రూ. 750 కోట్లు అమరుస్తాయి. తక్కిన మొత్తాన్ని ప్రభుత్వము టేపరింగ్ పద్ధతిలో ఇస్తుంది. ఈ పూల్ రిస్క్ పై CLND చట్టములోని సెక్షన్ 6(2) క్రింద న్యూక్లియర్ ఆపరేటర్ల బాధ్యతను మరియు సెక్షన్ 17 క్రింద సరఫరాదారుల బాధ్యతను కవర్ చేస్తుంది. ఈ పూల్ లో టర్న్ కీ సరఫరాదారులు కాకుండా మామూలు సరఫరాదారులకై ప్రత్యేక సప్లైయర్స్ కంటింజెన్సీ పాలసీ తో కలిపి మూడు రకాల పాలసీ లు వుంటాయి. ఆపరేటర్లు మరియు సరఫరాదారులు వ్యాజ్యాలలో తలపడే ప్రత్యర్థులుగా కాకుండా హానిని నిర్వహించే భాగస్వాములు గా ఒకరినొకరు చూసుకోవచ్చు. ఇది భారత సరఫరాదారులకు ఎంత ముఖ్యమో US లేక

ఇతర సరఫరాదారులకూ అంతే ముఖ్యము. ఫ్రాన్స్ , రష్యా , సౌత్ ఆఫ్రికా మరియు US లతో సహా ప్రపంచములో నడుస్తున్న 26 ఇన్సూరెన్స్ పూల్స్ యొక్క అంతర్జాతీయ అనుభవము పై సమాచారాన్ని పంచుకోవటానికి భారత్ లో ఓ అంతర్జాతీయ వర్క్ షాప్ జరగనుంది.

**ప్రశ్న 15: ఈ పూల్ క్రింద ఏ రకమైన ఇన్సూరెన్స్ పాలసీలు మరియు ప్రీమియం లు రూపొందించబడుతున్నాయి?**

సమాధానము: ఈ పూల్ రిస్క్ పై CLND చట్టములోని సెక్షన్ 6(2) క్రింద న్యూక్లియర్ ఆపరేటర్ల బాధ్యతను మరియు సెక్షన్ 17 క్రింద సరఫరాదారుల బాధ్యతను కవర్ చేస్తుంది. మూడు రకములైన పాలసీలు రూపొందించబడుతున్నాయి: ఆపరేటర్ల కొరకు టియర్ 1 పాలసీ ; టర్న్ కీ సరఫరాదారుల కొరకు టియర్ 2 పాలసీ మరియు టర్న్ కీ సరఫరాదారులు కానీ సరఫరాదారుల కొరకు టియర్ 3 పాలసీ. ప్రీమియం ధర నిర్ణయము హాని జరిగే కారణాలు, నష్టం యొక్క తీవ్రత మరియు న్యూక్లియర్ కేంద్రాల చుట్టూ వున్న ప్రజలు మరియు ఆస్తుల పై దాని ప్రభావం వంటి అంశాలు పై ఆధారపడుతుంది. పూల్ అడ్మినిస్ట్రేటర్ అయిన GIC Re, NPCIL మరియు ఇతరులతో , రిస్క్ అప్ప్రైసల్ ఆధారముగా , ప్రీమియం ధరలను లెక్కిస్తున్నది. ఈ పనిలో సహాయపడదానికి DAE ఒక ప్రోబాబ్లీస్టిక్ సేఫ్టీ అసెస్మెంట్ స్టడీ చేసింది. భారతీయ పరిస్థితులకు నప్పటానికి కనుగొన్న ఈ స్కీమ్ అంతర్జాతీయ ప్రమాణాలతో , మార్కెట్ ఆధారిత మరియు శాస్త్రపరమైన లక్షణాలు కలిగిన స్కీమ్.

**ప్రశ్న 16: ఇది టాక్స్ పేయర్ కు భారాన్ని కలగచేయదా మరియు న్యూక్లియర్ పవర్ ధరను పెంచదా?**

సమాధానము: టాక్స్ పేయర్ పైన కానీ ప్రభుత్వము పై కానీ ఏ అదనపు భారము లేదని అర్థం చేసుకోవాలి. సివిల్ న్యూక్లియర్ డామేజ్ పై గరిష్ట బాధ్యత ను (రూ. 1500 కోట్లు) కవర్ చేయటానికై ఆర్థిక భద్రత వుంచుకోవాలని CLND చట్టం NPCIL (ఆపరేటర్) ను కోరుతున్నది. ప్రస్తుతం , NPCIL ఈ మొత్తానికి బ్యాంక్ గ్యారంటీ తీసుకొని , దాని కొరకై వార్షిక ఫీసు ఇస్తుంది. ఇండియా న్యూక్లియర్ ఇన్సూరెన్స్ పూల్ (ఐఎన్ఐపి) తో అది మార్కెట్ ఆధారిత అంతర్జాతీయ ఉత్తమ ప్రమాణాన్ని పాటిస్తుంది. NPCIL అదే మొత్తానికి పూల్ నుండి ఇన్సూరెన్స్ తీసుకొని , వార్షిక ఫీసు లాగానే వార్షిక ఇన్సూరెన్స్ ప్రీమియం పూల్ కు కడుతుంది. వారు వారంతట వారు నిర్వహించే స్థాయికి వచ్చేవరకు , మొదటి కొద్ది సంవత్సరాలు ప్రభుత్వం ఇన్సూరెన్స్ పూల్ కు రూ.750 కోట్లు అందజేస్తుంది . అయితే , ఈ మొత్తముపై ప్రభుత్వము ప్రీమియం లో తమ వంతు భాగాన్ని పొందుతుంది దానిని ఏదైనా న్యూక్లియర్ ప్రమాదము జరిగితే వాడుతుంది. ఆపరేటర్లు

మరియు సరఫరాదారులు కట్టే ప్రీమియం ప్రభావం పవర్ ప్లాంట్ల ధరలపై అతితక్కువగా వుంటుందని అంచనా. 26 ఇన్సూరెన్స్ ఫూల్స్ యొక్క అంతర్జాతీయ అనుభవము ఏమిటంటే మొత్తం ప్లాంట్ ధరలో అతి చిన్న మొత్తం మాత్రమే ఆపరేటర్లు ప్రీమియం గా కడతారు.

**ప్రశ్న 17: CLND చట్టం క్రింద ఎంత పరిహారం చెల్లించవలసి వుంటుంది?**

సమాధానము; CLND చట్టము లోని సెక్షన్ 6(1) ప్రస్తుతం ప్రతి న్యూక్లియర్ ఘటనపై గరిష్ట బాధ్యత మొత్తం మూడు వందల మిలియన్ స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ ( SDRs) కు సమానమైన రూపాయిలుగా నియమించింది. 1 SDR ప్రస్తుత విలువ రూ.87 అయితే, మూడు వందల మిలియన్ SDRs ల రూపాయి విలువ దాదాపు రూ.2610 కోట్లు. చట్టము లోని సెక్షన్ 6(2) ఆపరేటర్ యొక్క గరిష్ట బాధ్యత రూ.1500 కోట్లుగా విధించింది. ఒక వేళ మొత్తం బాధ్యత రూ.1500 కోట్లను దాటితే , CLND చట్టం లోని సెక్షన్ 7 (1) (a) ప్రకారం, మిగిలిన రూ.1110 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి. రూ.2610 కోట్లు దాటితే , సభ్య రాజ్యం అయిన తరువాత, భారత్ CSC నుండి అంతర్జాతీయ నిధులు తెచ్చుకోవచ్చు.

CLND చట్టం సెక్షన్ 7 (2) ప్రకారం నియమిత విధానముతో ఆపరేటర్ల నుండి లెవీ వసూలు చేసి , ఆ మొత్తము తో కేంద్ర ప్రభుత్వం ఒక "న్యూక్లియర్ లియబిలిటీ ఫండ్" ఏర్పాటు చేయాలి. ఈ న్యూక్లియర్ లియబిలిటీ ఫండ్ ను ఏర్పాటు చేయటము పై కొంత కాలము నుండి యోచన జరుగుతున్నది. ప్రస్తుతం నడుస్తున్న మరియు కొత్తగా రానున్న ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్తు ఆధారముగా కొద్ది మొత్తాలలో లెవీ వసూలు చేస్తూ ఈ ఫండ్ ను 10 సంవత్సరాల సమయములో నిర్మించాలని యోచిస్తున్నారు. ఆ విధముగా ఇది వినియోగదారుల ప్రయోజనాలను ప్రభావితం చేయదు.

**ప్రశ్న 18: ఆపరేటర్లు గాని మరియు సరఫరాదారులు గాని ఇప్పుడున్న కాంట్రాక్ట్ లపై చట్టం ప్రస్తుతం విధించిన దానికన్న భవిష్యత్తులో ఎక్కువ పరిహారం ఇవ్వాలని అడుగుతారా?**

సమాధానము: భవిష్యత్తులో ఈ చట్టం ప్రకారం ఇచ్చే పరిహారం పెంచాలన్న ప్రశ్న మరియు ప్రస్తుత కాంట్రాక్ట్లకు సంబంధించి సరఫరాదారులకు వ్యతిరేకముగా సహాయము కోరే విషయములో దాని ప్రభావానికి సంబంధించింతవరకు, ఒక చట్టము లో వచ్చిన మార్పు ఆ చట్టము పాత రూపులో ఉన్నప్పుడు ఏర్పడిన కాంట్రాక్ట్ యొక్క నియమాలను మార్చలేదన్నది అందరూ అంగీకరించిన న్యాయ సిద్ధాంతము. గత కాలము

నుండి వర్తించే చట్టం కాంట్రాక్ట్ లో ఒక పక్షము యొక్క ప్రముఖమైన హక్కులను ప్రభావితం చేస్తే అది కోర్టులో చెల్లదు. M/s. పుర్వాంచల్ కేబుల్స్ & కండక్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ V అస్సాం స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు & అనదర్ (2012) 6 SCR 905, కేసు లో సుప్రీం కోర్ట్ శాసనసభ గత కాలం నుండి వర్తించే చట్టాలు చేయవచ్చని కానీ ఆ చట్టాలు సంక్రమించిన హక్కులను లాగివేసుకోనెట్టు, లేక కొత్త భారాలు మోపెట్టు, లేక ప్రస్తుత బాధ్యతలను బలహీన పరచేట్టు చేయకూడదని తీర్పు నిచ్చింది.

**ప్రశ్న 19: తరువాతి చర్యలు ఏమిటి?**

సమాధానము: ఇక ఇప్పుడు అంతా కంపెనీల చేతుల్లో వుంది , వారి చర్చలను కొనసాగించి , ఆశించిన టెక్నో-కమర్షియల్ ఆఫర్ల తో ముందుకు వచ్చి , భారత ఎనర్జి సెక్యూరిటి ని మరియు భారత శుభ్ర శక్తి ఇష్టాలను బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ సహకారముతో రియాక్టర్లను నిర్మించేందుకు మన చట్టం మరియు విధానాలతో పొసగే కాంట్రాక్టను రూపొందించాలి.

ఫిబ్రవరి 8, 2015